4

# యోహాను:

# క్రీస్తు, దేవుని కుమారుడు

### శీర్షిక

యోహాను సువార్త అనే పేరు దాని రచయితనుండి తీసికొంది. "యేసు ప్రేమించిన శిష్యుడు" (21:20, 24) అనబడిన అపొస్తలుడైన యోహాను దీని రచయితగా వెలుపటి, లోపటి రుజువులు సూచిస్తాయి. "యెహోవా కృప చూపుతున్నాడు" అని అర్థం యిచ్చే హెబ్రీ పదానికి "యోహాను" హ్రస్వ రూపం.

### పూర్వ చరిత్ర

క్రీస్తు జీవిత వర్ణనకు సంబంధించి యిది చివరి, నాల్గవది. క్రీస్తు జీవితానికి సంబంధించిన నాలుగు వేరైన వర్ణనలు ఎందుకున్నాయి? ఒకే విషయాన్ని గూర్చి పాత నిబంధనలో ఎప్పుడైనా ఒకసారి రెండు సంఘటనలుంటాయి, అయితే బైబిల్లో నాలుగు ఉండడం అద్వితీయమైనది. దేవుడు ఎందుకు మనకు నాలుగు వర్ణనలను యిచ్చాడో కొన్ని సాధ్యమయ్యే కారణాలు యిక్కడ యివ్వబడ్డాయి: (1) ఈ వర్ణనలు క్రీస్తు జీవితం యొక్క ప్రాముఖ్యతను చూపుతున్నాయి. (2) ఈ వర్ణనలను గూర్చిన సత్యము ఏలాటి సందేహమునకు ఆస్పదము లేకుండ స్థాపించబడింది. ఇద్దరు లేక ముగ్గురు సాక్షులు ఒక విషయాన్ని "స్థిరపరుస్తారు"; నాలుగు మరి శ్రేష్ఠమైనది గదా. (3) యేసు యొక్క బహుముఖ స్వభావాన్ని బట్టి, ఒకే లేఖకుడు, ఆయన రాజు, సేవకుడు, మనుష్య కుమారుడు, దేవుని కుమారుడు అనేవాటికి న్యాయం జరిగించలేడు గనుక.

యోహాను చేపలు పట్టేవాడు (జాలరి) (మార్కు 1:19, 20; లూకా 5:10) తన్ను వెంబడించునట్లు ప్రభువు అతన్ని పిలిచారు. తన పన్నిద్దరిలో ఒకనిగా అతడు కోరుకొనబడిన తరువాత (మత్తయి 10:2), ఆయన అంతర్గత పరిధిలోని ముగ్గురులో అతడు ఒకడయ్యాడు (మార్కు 5:37–40; 9:2; 14:33). ప్రభువుతో అతనికి ప్రత్యేకమైన సంబంధం ఉంది (21:20, 24). క్రీస్తు సిలువలో మరణిస్తుండగా, ఆయన తన తల్లిని గూర్చిన బాధ్యతను యోహానుకు అప్పగిస్తాడు (19:25–27). తరువాత యోహాను ఎఫెసులో పని చేసినట్టు బలమైన పారంపర్యం చెప్తుతుంది. ఆసియా తీరానికి లోపల, ఎఫెసుకు దగ్గరగా ఉన్న (ప్రకటన 2:1 గమనించు) పత్మాసు ద్వీపంలో యోహాను పరవాసియైయున్నదానితో యిది ఏకీభవిస్తుంది (ప్రకటన 1:9). యోహాను తిరిగి ఎఫెసునకు వచ్చి అక్కడ చనిపోయినట్టు అదే పారంపర్యం అంటుంది. యోహాను సువార్త

ఎఫెసులో వ్రాయబడియుండవచ్చునని న్యాయసమ్మతంగా ఊహించవచ్చు.

మత్తయి, మార్కు, లూకా రచనలకు చాలా కాలం తరువాత యోహాను ఈ సువార్తను 90ల్లో వ్రాసియుండవచ్చు. సినాప్టిక్ గాస్పుల్స్ రమారమి 30 సంవత్సరాలుగా చుట్టు తిరుగుతూ ఉన్నందున యోహాను ఆ సమాచారాన్ని డూప్లికేట్ చేయలేదు (నకిలీ తీయలేదు). అతని రచన ఆ మూడింటికి అనుబంధమైనదైయుంది.

యోహాను సువార్తకు దాని సొంతమైన ఎంఫసిస్ (నొక్కి పలకడం) ఉంది. అనేకమైన తప్పుడు భావాలు రేగాయి (కొలస్సయులకు: "క్రీస్తు చాలును" దాని పూర్వ చరిత్రలో "జ్ఞానతత్వవాదంపై" నోట్సు చూడు). శరీరము చెడ్డది అని కొందరన్నారు. గనుక, భూమిమీద నడిచిన యేసు క్రీస్తయి ఉండడని కొందరు తీర్మానించారు. ఆత్మ అయ్యున్న క్రీస్తు శరీరియైయున్న యేసును కంట్రోల్ చేశాడు గాని యేసు క్రీస్తు కాడని వారు ఉపదేశించారు. అందువలన, "వాక్యము శరీరధారియై, కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను" అని యోహాను అంటాడు (1:14).

యోహాను యేసు దేవత్వం మీద నొక్కి చెప్పాడు; యేసు "దేవుని కుమారుడని" అతడు అన్నాడు. 20:31లో తాను వ్రాస్తున్న ఉద్దేశాన్ని యోహాను యిలా తెలిపాడు: "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి (ఈ సూచక క్రియలు) వ్రాయబడెను." యేసు దేవుని కుమారుడని స్థాపించడానికి యోహాను రెండు ప్రధానమైన కార్యాలను చేశాడు: (1) "నేనే" అని యేసు తనను గూర్చి చెప్పుకున్న ఏడు విషయాలను చెప్పాడు (6:35; 8:12, 58; 10:11; 11:25; 14:6; 15:1). మరియు (2) యేసు చేసిన అద్భుతాలు. అద్భుతాలకు యోహాను ఉపయోగించిన ప్రత్యేకమైన పదం "సూచక క్రియలు" యేసు తన్ను గూర్చి ఏమని చెప్పుకున్నాడో అది నిజమనడానికి అద్భుతాలు దేవునినుండి యివ్వబడ్డ సూచనలు (2:23; 3:2; 4:54; 6:2, 14). ఏడు సూచక క్రియలను అతడు దాఖలు చేశాడు (2:1–4; 4:46–56; 5:1–9; 6:14, 26, 30; 6:16–21; 9; 11).

విశ్వాసం అనే ప్రత్యుత్తరం క్రీస్తు ప్రభువు అనడానికి సరియైన రుజువుగా యోహానులో చెప్పబడింది. "నమ్మిక" అనే పదం ఈ రచనలో దాదాపు 100 సార్లు వస్తుంది. మనం నమ్మకపోతే, మనకు నిరీక్షణ లేదు. "నేనే ఆయనని నమ్మనియెడల, మీరు మీ పాపములోనే చనిపోవుదురని" యేసు తెలిపారు (8:24). అతని శ్రోతలను గూర్చి, యోహాను రచన "సార్వత్రిక సువార్త" అని పిలువబడింది, సర్వ కాలంలో, అన్ని చోట్ల ఉండే జనులందరికి యిది వ్రాయబడింది.

క్రీస్తువారి వ్యక్తిగత పరిచర్య మూడు సంవత్సరాలు కొనసాగిందనడం కద్దు. ఆయన పరిచర్య కాలంలో మూడు పస్కా పండుగలు ప్రస్తావింపబడినందున ఇది దీన్ని చదువుకున్న వారి ఊహ అని అంటారు (2:23; 6:4; 13:1).

**అవుట్‌లైన్**

పరిచయం (1:1–18).

I. దేవుని కుమారుడు, ఆయన బహిరంగ సేవ (1:19–12:58).

II. దేవుని కుమారుడు, ఆయన శిష్యులు (13–17).
   A. సాటిలేని వీడ్కోలు ప్రసంగం (13–16).
   B. మరువబడిన ప్రభువు ప్రార్థన (17).

III. దేవుని కుమారుడు, సమస్త జనులు (18–21).
   A. క్రీస్తు అప్పగించబడి, తీర్పు పొందడం (18:1–19:16).
   B. క్రీస్తు మరణము, సమాధి (19:17–42).
   C. క్రీస్తు పునరుత్థానము, వివరణ (20; 21).

**యోహాను సువార్తనుండి పాఠాలు**

యోహాను సువార్త సింపుల్‌గా ఉంటుంది, గంభీరంగా ఉంటుంది. యోహాను గ్రీకు ఎంత సింపుల్‌గా ఉంటుందంటే, గ్రీకు ఆరంభ విద్యార్థులకు నేర్పించడానికి దాన్ని ఉపయోగిస్తారు. మరోవైపు, ఈ రచన అనేక విధాలుగా సువార్త రచనలన్నిటిలో బహు గంభీరంగా ఉంటుంది. జీవిత కాలమంతా పాఠకుని దృష్టిని ఆకర్షించి నిలపగలిగి ఉంటుంది.

యోహాను 3లోని క్రొత్త జన్మను గూర్చిన ఉపదేశం, ఆలోచనలను రేకెత్తించేదిగాను సినాప్టిక్ గాస్పుల్స్‌లో కన్పించనిదిగాను ఉంది. "క్రొత్తగా జన్మించడమంటే" మార్పు పొందే విధానాన్ని గూర్చి మాట్లాడడమని 1 పేతురు 1:22, 23 మరియు యితర లేఖనములనుండి చూపవచ్చు. "మారుమనస్సు పొంది ... బాప్తిస్మం పొందుడనే" పేతురు సందేశాన్ని అనుసరించినదే (అపొస్తలుల కార్యములు 2:38). ఏదియేలాగున్నా, క్రొత్త జన్మను ఈ విధంగా కొట్టివేడయం ఈ ప్రయోగంలో గుప్తం చేయబడియున్న మూలమైన మార్పు యొక్క ప్రభావాన్ని పోగొట్టుకొనడమే అయ్యుంటుంది. యోహాను 3పై శ్రేష్ఠమైన కామెంటరీ యోహాను యొక్క మొదటి పత్రికయే, క్రొత్తగా జన్మించినదానికి ప్రతిఫలాలను గూర్చి తరచుగా మాట్లాడుతుంది: 1 యోహాను 2:29; 3:9; 4:7; 5:1, 4.

మత్తయి, మార్కు, లూకాల్లో కన్పించని మరొక భాగం యోహాను 14–17. తన మరణము కొరకు తన శిష్యులను సిద్ధపరచడానికి ప్రభువైన యేసుచే యివ్వబడిన "సాటిలేని వీడ్కోలు చర్చ." అది ప్రభువు యొక్క అద్భుతమైన ప్రార్థనచే 17వ అధ్యాయంలో శిఖరాగ్రం చేరుకొంది: తన కొరకు ప్రార్థన (1–5 వచనాలు), అపొస్తులుల కొరకు ప్రార్థన (6–19 వచనాలు), విశ్వాసులందరి కొరకు ప్రార్థన (20–26 వచనాలు). 20–23 వచనాలలోని ప్రభువు ప్రార్థనలోని ఏకత్వం కొరకు మనమందరం మన వంతు మనం చేయవలసియుంటుంది!

## తువాలుపై పాఠాలు (యోహాను 13:1-17)

తన జీవితం యొక్క కాల నిర్వాహక క్రమము యేసు తీక్షణంగా ఎరిగినవారై ఉన్నారు. ఆయన వ్యక్తిగత పరిచర్య కాలంలో, తన సమయమింకను రాలేదు అంటూ మాటిమాటికి ఆయన నొక్కి చెప్పుతునే ఉన్నారు (2:4; 7:30; 8:20). ఇప్పుడు సమయం వచ్చింది (12:23; 13:1; 17:1). తన మరణానికి ముందు తన శిష్యులతో అనేక సంగతులు ఆయన చెప్పగోరారు. ఏదియెలాగున్నా, తన వీడ్కోలు ప్రసంగానికి వారు సిద్ధపడక ముందు (14–17), వారికి తువాలు పాఠం అవసరమైయుంది.

I. తగ్గించుకొనుటను గూర్చిన పాఠం (13:1–5).
   A. యేసు తువాలు తీసికొన్నారు.
      1. ఒకరి పాదాలు ఒకరు కడుగుకునేదానికి బదులు, వారందరిలో గొప్పవాడెవరు అనేదానిమీద వారు వాదోపవాదాలు చేసికొంటున్నారు (లూకా 22:24).
      2. వారి పాదములు కడగనారంభించి యేసు దాసుడుగా మారిపోయారు (ఫిలిప్పీయులకు 2:7, 8; మత్తయి 20:28; లూకా 22:27).
   B. మనం కూడా "తువాలు తీసికోవలసినవారమై ఉన్నాం."
      1. లోకం హెచ్చించుకోవాలని వెదకుతూ ఉంటుంది; సేవ చేసే అవకాశం కొరకు క్రైస్తవుడు వెదకుతూ ఉంటాడు.
      2. మనలను మనం తగ్గించుకోవలసియుంటుంది. ప్రభువు యిలా అన్నారు, "మీలో అందరికంటె గొప్పవాడు మీకు పరిచారకుడై యుండవలెను. తన్నుతాను హెచ్చించుకొనువాడు తగ్గింపబడును; తన్నుతాను తగ్గించుకొనువాడు హెచ్చింపబడును" (మత్తయి 23:11, 12)!

II. పరిశుద్ధతపై పాఠం (13:6–11).
   A. యేసు పేతురు పాదాలను కడిగినప్పుడు, భౌతికమైన శుద్ధీకరణ మాత్రమే గాక ఆత్మ సంబంధమైన శుద్ధీకరణను కూడ ఆయన నొక్కి చెప్పారు.
      1. వచనం 10 చివర భౌతికమైన శుద్ధీకరణను గూర్చి కాక, ఆత్మ సంబంధమైన శుద్ధీకరణను విదితంగా సూచిస్తుంది (11వ వచనం గమనించు).
      2. యేసు కేవలం పాదాలను కడగడంలేదు; అంతరంగంలో ఎలా శుద్ధిగా ఉండాలో అనే విషయాన్ని కూడ ఆయన ఉపదేశిస్తున్నారు.

ఎ. మనం యేసు రక్తంలో కడుగబడకపోయినట్టయితే, ఆయనతో మనకు సహవాసముండదు (అపొస్తలుల కార్యములు 22:16; ప్రకటన 1:5).

బి. (ఆయన రక్తంలో) "స్నానం చేసిన" తరువాత, మనకు మానక "కాళ్లు" కడుగుకొనడం అవసరమైయుంటుంది (1 యోహాను 1:9–2:1).

B. సందర్భం దీనిని నొక్కి చెప్పుతోంది, మనం శుద్ధులంగా ఉండగోరితే, మనం *లోబడియుండ* నేర్చుకోవాలి.

1. ప్రభువైన యేసుకు లోబరచుకోకుండ *గర్వము* పేతురును దూరం చేస్తుంది. మనం ఎడతెగక రక్తములో కడుగబడుతున్నట్టయితే, 1 యోహాను 1:7లో వర్ణింపబడిన విధేయతతో కూడిన జీవిత విధానాన్ని అనుసరిస్తూ ఉండాలి: "అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్య సహవాసము గలవారమైయుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును."

2. ఇది పేతురుపైన ప్రభావాన్ని కనుపరచింది (9వ వచనాన్ని గమనించు; 1 పేతురు 5:5, 6)!

III. సంతోషం మీద పాఠం (13:12–17).

A. తన శిష్యులు కూడ "పాదాలు కడుగ" నిష్టపడాలని యేసు నొక్కి చెప్పారు.

1. ఆరాధనా సమయంలో జరిగే కార్యాన్ని యిది సూచించదు.

ఎ. ఆలాటి కార్యక్రమం మరెప్పుడైనా జరిగిన రికార్డు క్రొత్త నిబంధనలో గాని, లేక ఆది క్రైస్తవుల రచనల్లోగాని కన్పించదు.

బి. సంఘానికి సంబంధించి పాదాలు కడిగేది 1 తిమోతి 5:10లో మాత్రమే సూచింపబడింది.

2. ఆయన శిష్యులు యితరులకు సేవ చేయనిష్టపడాలనే యిది సూచిస్తుంది, అది హీనమైన పనులు చేయవలసి వచ్చినా.

B. *ఆనందంగా* ఉండడానికి యిది మార్గమని యేసు అన్నారు. 17వ వచనం గమనించు: "ఈ సంగతులు మీరు ఎరుగుదురు గనుక వీటిని చేసినయెడల మీరు ధన్యులగుదురు."

1. ఎక్కువ సంపాదించడంలో, ఎక్కువ కలిగియుండడంలో, సేవ చేయించు కొనడంలో లోకము మునిగియుంది. ఇచ్చుట, త్యాగము చేయుట, సేవ చేయుటలో ఆనందముందని యేసు

అంటారు.

2. తాము అలక్ష్యం చేయబడ్డారని, యితరులు తమకు సేవ చేయాలని తలంచేవారు బహు దౌర్భాగ్యులు.

ముగింపు

క్రీస్తుతోను ఆయన ప్రసాదించే రక్షణతోను నీకు పాలు కావాలంటే, సేవకుని హృదయాన్ని నీవు పెంపొందించుకోవాలి. క్రీస్తుచే ప్రదర్శించబడిన స్వభావాన్ని మనం అలవరచుకోవాలి: "కక్షచేతనైనను వృథాతిశయముచేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమే గాక యితరుల కార్యములను కూడ చూడవలెను. క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్ట కూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను" (ఫిలిప్పీయులకు 2:3-7).

సేవకుడై యుండడం సులభమైన కార్యం కాదు. అయితే "తన తువాలును తీసికొని" తన్ను వెంబడించుమని యేసు కోరుతున్నారు!